



ఆంధ్రభూమితో ఇంటర్వ్యూ అనగానే అప్పటి వరకు లాగు, చొక్కా మీద ఇటూ అటూ పరిగెడుతూవున్న రమేష్ శ్రీరంగం తొందరగా పొంటూ చొక్కా వేసుకుని, ముఖానికి పౌడరు రాసుకుని, తలని నీట్‌గా దువ్వుకుని బయటికి వచ్చి—

''నాన్నా అంకుల్ ఏరి?'' అంటూ అడిగాడు.

''ఏ అంకుల్ రా?'' అని అడిగేను నేను.

''అదే... ఎడిటర్ అంకుల్!''

''ఎడిటర్ అంకుల్ తప్ప మరెవ్వరూ నీ ఇంటర్వ్యూ తీసుకోకూడదా?''

''తీసుకోవచ్చు'' అని నసుగుతూ— అయితే ఇప్పుడు నా ఇంటర్వ్యూ ఎవరు తీసుకుంటారు?'' అని అడిగేడు ఇటూ అటూ చూస్తూ.

''నేనే '' అన్నాను.

''రమేష్ శ్రీరంగం మాట్లాడలేదు.

''ఏంరా నేను తీసుకోవడం ఇష్టంలేకపోతే చెప్పు''

అదికాదు... అంటూ మళ్ళీ ఇటూ అటూ చూసేడు.

''ఎవర్నిరా చూస్తున్నావు?''

''ఫొటోగ్రాఫర్‌ని''

''ఎందుకురా?''

''ఇంటర్వ్యూ అంటే ఫోటోలు తీయడం కదా నాన్నా''!

నేను మౌనంగా వుండిపోయాను.

''ఆంధ్రభూమిలో పెద్ద ఫొటోవచ్చే టట్టు తీయమని చెప్పునాన్న''

అసలే పెద్ద కళ్ళు. సంతోషంతో అవి మరీ వెడల్పు అవుతూంటే మాడముచ్చటగా ఉన్నాడు.

''నీ ఫొటో వారం వారం పడుతుందికదరా. మళ్ళీ ఎందుకు మరో ఫొటో?''

''నా గుండు'' కంటే నా ఫొటో చిన్నది అయిపోయింది నాన్న అందుకే...''

ఫొటోలూ, పాపులారిటీ ఇంత చిన్న వయస్సునించి మొదలు అవుతుందా?

పత్రికలలో పడాలంటే—

చిన్నా పెద్దా లేకుండా అందరి ఉత్సాహం ఒకే రకంగా వుంటుందా?

ఆలోచనలు—

వాటిని నాలోనే ఉంచుకుంటూ— ''అంతంత పెద్ద ఫొటోలు ఆంధ్రభూమిలో వెయ్యరు''

''యండమూరి వీరేంద్రనాథ్ ఫొటోలు వేసేరే. ఒక్కసారి కాదు వరుసగా చాలాసార్లు.''

అందుకే అంకుల్ గురించి అడిగేడు రమేష్ శ్రీరంగం. అతనితో ఫొటోల గురించి మాట్లాడడానికేమో.

రమేష్‌కి ఎవరిపేరూ తెలీదు ఒక్క యండమూరి పేరు తప్ప. తెరకెక్కిన అతని కథలు అన్నీవాడికి కంఠోపాఠం. ఇప్పుడిప్పుడే అక్షరాభ్యాసం మొదలు పెట్టినవాడు రమేష్.

కథా రచనను అవుపోశన పట్టినవాడు యండమూరి.

అందుకే ఆ ప్రశ్నకు జవాబు చెప్పలేకపోయేను.

అమాయకత్వం— ఉత్సాహం రెండు గీతల సంగమం రమేష్.

ఒక్కోసారి చాలా అమాయకంగా అడిగే వాడి ప్రశ్నలు నాలో గగ్గుర్పాటు కలిగిస్తాయి.

అప్పుడప్పుడూ అడిగే ప్రశ్న—

''రచయితలు ఇంతమందుంటే— యండమూరి పేరే ఎందుకు ఎప్పుడూ వినిపిస్తూంటుంది?''

దానికి జవాబు చెప్పగలను. కాని అర్థం చేసుకునే వయస్సు వాడికి లేదు.

నేను చెప్పక పోయినా సృష్టికి ప్రతి సృష్టిలాంటి రచనకు— దీక్ష— తపన— సాధన— అనుక్షణం కావాలని తెలుసుకుంటాడు. కాలమే వాడికి బోధిస్తుంది— అని నా నమ్మకం.

ప్రతిసారీ కార్టూన్లు వేయగానే నా చేతికి ఇచ్చి నాన్నా నేను వయొలిన్ నేర్చుకునేందుకు వెళుతున్నాను. అంకుల్‌కి ''తొందరగా ఇవ్వు''— అని

వెళ్ళిపోతాడు.

నేను ఇంటికి రాగానేవాడి మొదటి ప్రశ్న "అంకుల్ కార్టూన్స్ బాగా వున్నాయన్నారా?" అని.

రికగ్నిషన్— గుర్తింపు— ప్రస్తుతం అదొక్కటే కావాలి వాడికి.

'బాగున్నాయని అన్నారు' అని అనగానే— అప్పటివరకు ఆత్రుతగా ఏదో ఇంటర్‌వ్యూ ఫలితాలకోసం ఎదురుచూసే పెద్దలా కనిపించే రమేష్ ఒక్కసారి చిన్నపిల్లాడిలా అయిపోతాడు.

పరిగెత్తి పారిపోతాడు. ఆటకోసం.

అలాంటి రమేష్— చిన్నతనంలో చిన్నతనం అనుభవిస్తున్న రమేష్— సంవత్సరం నుంచి ఒక ఫీచర్ మెయిన్‌టెయిన్ చేస్తున్నాడు.

త్రీ చియర్స్ టుహిజ్ ఇంటరెస్ట్.

దాన్ని ప్రోత్సహిస్తూ— సలహాలు ఇస్తూ— తన కంటి దీపంగా కాపాడుకొంటున్న ఎడిటర్‌గారికీ త్రీ చియర్స్.

అంకుల్‌కి చెబుదాంలే అని—

"నీవు కార్టూన్లు వేస్తావని నీ క్లాస్‌మేట్స్‌కి తెలుసా?— అని అడిగేను.

"రోజూ ప్రొద్దున్న క్లాస్ రూంలోకి వెళ్ళగానే 'గుండు' వచ్చేడు 'గుండు వచ్చేడు'— అని అంటారు. వాళ్ళకు తెలిస్తేనే కద్దా అలాఅనగలిగేది.

'గుండు వచ్చేడు'— అని హేళనగా అంటున్నా దాన్నే ప్రశంస క్రింద తీసుకునే వాడి వయస్సుకు ముచ్చట వేసింది.


"నీ స్కూల్లో మాస్టర్లకి తెలుసా?"

"మా తెలుగు టీచరు సూర్యనారాయణగారికి తెలుసు.అ తను వారం వారం నా జోకు చదివి వినిపిస్తుంటారు.

"నీ కార్టూన్సునించి బాధ ఎప్పుడైనా కలిగిందా?"

"ఒకసారి నా పెద్దన్న ఫ్రెండ్ (ఇంటర్ చదువు తున్నాడు) నాకు మనియార్డర్ రావడం చూసేడు. ఇప్పటినుంచి నువ్వు డబ్బు సంపాదిస్తే మేమంతా పేపర్లు అమ్ముకోవాలా అంటూ కొట్టేడు.

"ఒక్కసారే కొట్టాడా"



"రెండోసారి నించి అతనికి ఆంధ్రభూమి కనిపించకుండా దాచేస్తున్నా."

"మీ అన్నలూ, అక్కలూ నీ కార్టూన్స్ గురించి ఏం అంటున్నారు." వాళ్ళు కార్టూన్స్ గురించి ఏమీ మాట్లాడరు. ప్రతీసారీ మనియార్డరు వచ్చిందా అని అడుగుతారు. వచ్చిందంటే— పార్టీ ఇవ్వమని అల్లరిపెడతారు.

"దీని మీదనించి వచ్చిన సంపాదన ఏం చేస్తున్నావు."

"దాస్తున్నా"

"ఎందుకు."

"గుండు బర్త్‌డే ఆగస్టు మూడో తారీకు. ఆ రోజు ఈ డబ్బుతో అందరికీ పార్టీ ఇద్దామని."

ఆ కళ్ళలో వెలుగు ఆ శరీరంలో పొంగు ఒక థ్రిల్.

"గుండు బర్త్‌డే ఎందుకు చేద్దాం అనుకుంటున్నావు. నీకు గుండుకు ఉన్న సంబంధం?"

రమేష్ మాట్లాడలేదు.

తలవొంచుకున్నాడు సిగ్గుతో.

"చెప్పవా."

మెల్లగా తల ఎత్తేడు.

"నువ్వు నా నాన్నవి. గుండుకు నాన్న నేను."

గుండు రమేష్ శరీరంలో ఒక, భాగంగా అయిపోయేడా? అతని రక్తం— అతని పాత్రలో ప్రవహిస్తుందా?

రచయితకి వయస్సు అంటూ లేదా.

ఏ వయస్సులోనైనా — తన పాత్రల్ని— తన పిల్లలే అనుకుంటారా?

నాలోనూ రచయిత ఉన్నా ఆ క్షణంలో మాత్రం ఒక పాఠకుడి అనుభూతికి లోనయ్యాను.

రచనకు వయస్సుతో పరిమితి లేదన్న కొత్త సత్యం తెలుసుకున్నాను.

"గుండు బర్త్‌డే రోజు ఎవర్ని పిలుస్తావు?"

"అంకుల్ని"

"ఎవరి అంకుల్ని? నీ అంకుల్నా లేక గుండు అంకుల్నా?"

నవ్వులు. పెదాల్ని దాటి బయటికి వచ్చిన నవ్వులు.

"నీ క్లాస్‌మెట్స్‌ని పిలవ్వా?"

"పిలుస్తాను."

"ఆంధ్రభూమి పాఠకుల్ని"

"అంటే?"

"నీ కార్టూన్‌లను చదివే వాళ్ళందర్నీ."

ఆంధ్రభూమి అంటే లక్షల లక్షల పాఠకులు అని అర్థం అయిందేమో— బేలగా చూసేడు.

"ఎందుకు అలా అయిపోయేవు?"

"అందరికీ పార్టీ ఇవ్వాలంటే నాదగ్గర అంత డబ్బులేదు."

"పోనీ. నేనిస్తాను."

"గుండుపార్టీ నా డబ్బుతోనే ఇస్తాను."

మాటల్లో దృఢత్వం.

తన రచనను తన పాపలాగ చూసుకునే ఆ చిన్నారి మనస్తత్వం దానికి తన డబ్బే తప్ప ఆఖరికి తండ్రిమీద కూడా ఆధారపడొద్దు అన్న గట్టి సంకల్పం, తండ్రిగా కాదంటా,

# ఆంధ్రభూమి

సచిత్రవారపత్రిక

* *

## హాస్య కథల పోటీ

జీవితం రానురాను సమస్యలతో గొడవలతో చికాకులతో పరమ యాంత్రికమై పోతోందికదా ? ఇరవై నాలుగు గంటల్లో కనీసం అయిదు నిమిషాల పాటైనా సరదాగా నవ్వుకోడానికీ, హాయిగా సంతోషంగా గడపడానికీ మనకు వీలవడంలేదంటే అతిశయోక్తికాదు.

నవ్వు ఓ టానిక్ లాంటిది. నవ్వుతూ ఎదుటి వారిని నవ్వించగలగడం ఒక గొప్పవరం. మనకు నిత్య జీవితంలో కరువైపోతున్న హాస్యాన్ని నవ్వునీ పట్టి,తెచ్చి పాఠకుల ముందుంచాలని ఆంధ్రభూమి సచిత్ర వారపత్రిక తాపత్రయం. ఇందుకోసం ఆంధ్రభూమి ఒక హాస్య కథల పోటీ ఏర్పాటుచేస్తోంది. ఈ సందర్భంగా హాస్యరచనలు పంపడానికి రచయిత(త్రు)లందరికీ ఇదే మా ఆహ్వానం.

బహుమతులు:

* మొదటి బహుమతి: రు.1000

* రెండవ బహుమతి: రు. 750

* మూడవ బహుమతి: రు. 500

* మరో రెండు కన్సొలేషన్ బహుమతులు ఒక్కొకటి రు. 300

### * పోటీకి నియమ నిబంధనలు: *

* కథ ఆరు అరఠావులకు మించరాదు.

* కథలు హాస్య రసభరితంగాను, పాఠకులు హాయిగా నవ్వుకునేట్టు వుండాలి (ఖచ్చితంగా)

* కాగితానికి ఒక వైపున రాయాలి.

* కథలు పూర్తిగా సొంత రచనలైవుండాలి. అనువాదాలు అనుసరణలు పనికిరావు.

* బహుమతి రాని కథల్లో మాకు నచ్చిన వాటిని సాధారణ ప్రచురణకు స్వీకరిస్తాము. వీటిని 'దక్కన్ క్రానికల్' ఇతర ప్రచురణల్లో కూడా ప్రచురించే హక్కు మాకు వుంటుంది.

* కథలను తిప్పి పంపాలంటే– తగిన స్టాంపులు అంటించిన కవరు జతచెయ్యాలి.

* పోటీకి పంపే ప్రతి కథా తమ సొంతమేననీ, ప్రసారం, ప్రచురణ కాలేదని హామీ పత్రం జత చెయ్యాలి.

* కథల ఎంపిక విషయంలో తుది నిర్ణయం ఎడిటర్‌దే. ఈ విషయంపై ఉత్తర ప్రత్యుత్తరాలకు అవకాశంలేదు.

* హాస్య కథలను ఎడిటర్, ఆంధ్రభూమి సచిత్ర వారపత్రిక, 36, సరోజినీదేవి రోడ్, సికింద్రాబాద్– 500 003 అనే చిరునామాకు పంపాలి.

* కవరుపైన రచనపైన 'హాస్య కథల పోటీకి' అని తప్పనిసరిగా రాయాలి.

పోటీ హాస్య కథలు మాకు చేరాల్సిన ఆఖరు తేది అక్టోబర్ 19.

గుండు పాఠకుడిగా అభినందించకుండా ఉండలేను...

"యండమూరిని పిలవవా?"

"నేను పిలవకుండా నా గుండును అభిమానించే రచయితలా అతను గుండును ఆశీర్వదించడానికి వస్తే..." అటుతర్వాత మాటలు తట్టలేదేమో అసంపూర్ణంగా వొదిలేసేడు.

"ఆంధ్రభూమిలో నీకు గుండుకాకుండా ఏదంటే యిష్టం".

"నాకు తెలియదు."

"ఎందుకు? ఆంధ్రభూమి చదవాలని అనిపించదా?"

"అనుపిస్తుంది కానీ.."

"చెప్పు"

"పత్రిక రాగానే ఇప్పుడే ఇస్తాం అంటూ అందరూ నా చేతిలోంచి తీసేసుకుంటారు. నేను కథ చదివి ఇస్తాను. అంటే నువ్వు పేజీ పదిరోజులు చదువుతావు అంటూ నా మాట ఎవరు పట్టించుకోరు."

"పోనీ వాళ్ళంతా చదివిం తర్వాత చదవొచ్చుగా."

"వాళ్ళంతా చదివేటప్పటికి నా యూనిట్ పరీక్షలు వచ్చేస్తాయి."

"నువ్వు ఒక్క ఆంధ్రభూమికే ఎందుకు రాస్తావు. మిగతా పత్రికలకు ఎందుకు పంపించవు."

"మిగతా పత్రికలవాళ్ళు కార్టూన్లు నేను వేసేనంటే నమ్మరు. అంకుల్ ఒక్కరే నమ్ముతారు కార్టూన్లు నేనే వేస్తానని."

"నీకు మిగతా రచయితలమీద అసూయ లేదా?"

"నాకు ఎవరిమీద లేదు ఒక్క మల్లిక్ అంకుల్‌మీద తప్ప."

"ఎందుకు?"

"అన్ని పేజీల్లో అతని కార్టూన్లే ఉంటాయి. నా కార్టూన్ ఒక్క పేజీలోనే ఉంటుంది."

నీ కోరిక

"మల్లిక్ అంకుల్‌లా అన్ని పేజీల్లో నేను ఎప్పుడు వేస్తానా అని" కాని వెంటనే "నేను మల్లిక్‌లా అవలేను"– "ఎందుకురా?"– "నాకు మల్లిక్ వయస్సు వచ్చేటప్పటికి మల్లిక్ వయస్సురెండింతలు అవుతుంది. నేను మల్లిక్‌లా ఎలా అవగలను"– గది ప్రతిధ్వనించే నవ్వు. చిల్లపిల్లతే గుండెలనిండా నవ్వగలిగేనవ్వు.

ఇంటర్వ్యూ:'గుండువాళ్ళతాత' *